19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 31 ఆగస్టు 2025



## తప్పుడు అట్రాసిటి కేసును విచారణ జరపాలి

### జగిత్యాల డీఎస్పీని కోరిన టిడబ్ల్యుజెఎఫ్ నాయకులు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 30 :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ సభ్యుడు కుర్మ రమేష్ పై రవాణా శాఖ ఉద్యోగి ఇచ్చిన తప్పుడు, ఉద్దేశ్య పూర్వక ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు ఫిర్యాదుపై విచారణ జరపాలని శనివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో సంఘ నాయకులు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రఘుచందర్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు ఇచ్చిన వినతి మేరకు కేసుపై నిస్పక్షపాత విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ద్యావర సంజీవరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేన్నేని రవీందర్ రావు, ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### చిన్నారి వైద్యానికి కలెక్టర్

## ఆర్థిక చేయూత





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 30 :** చిన్నారి వైద్యానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థికంగా చేయూతను అందించారు. సిరిసిల్లలోని శివ నగర్ కు చెందిన వేముల మధు దంపతులకు కవలలు (కొడుకు, కూతురు) జన్మించారు. అనారోగ్య సమస్యతో కూతురు ఆసుపత్రిలో మరణించారు. కొడుకు హైదరాబాద్‌లోని దవాఖాన లో చికిత్స పొందుతున్నాడు. తమ కొడుకు వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని వేముల మధు కలెక్టర్‌కు విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.చిన్నారి వైద్యానికి రూ. 50 వేల చెక్కును జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేశారు. చిన్నారి చికిత్సకు భరోసా ఇచ్చారు.

**క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం**

సిరిసిల్ల పట్టణానికి చెందిన బోనాల వెంకటేష్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. తన వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వెంకటేష్ విన్నవించారు. దీంతో స్పందించిన కలెక్టర్ ...బోనాల వెంకటేష్ వైద్యానికి రూ. 1,25,000 ఆర్థిక సహాయం అందజేశారు. తమ బాధను అర్థం చేసుకొని ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు చిన్నారి, క్యాన్సర్ రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

### అర్హతకు అనుగుణంగా

## డబుల్ బెడ్రూంలు కేటాయించాలి

**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 30 :** అర్హతకు అనుగుణంగా డబుల్ బెడ్రూంలు కేటాయించాలని కోరుతూ శనివారం మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కు లేఖ రాశారు. 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జగిత్యాల పట్టణం లోని ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి నూకపల్లిలో లేఅవుట్తో కూడిన 100 గజాల ఓపెన్ ప్లాట్లను లబ్దిదారులకు అం దించింది. అనంతరం ప్రభుత్వ సాయం తో కొందరు లబ్దిదారులు ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించినప్పటికీ వివిధ దశల్లో నిలిచిపోయాయి. మరి కొంతమంది ఆర్థిక స్థోమత లేక తమ ఇండ్ల నిర్మాణాలను చేపట్టలేదు. రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి లేఅవుట్ ప్లాట్ల నుండి సుమారు 2వేల ఓపెన్ ప్లాట్లు, వివిధ దశల్లో ఉన్న ఇండ్ల నిర్మాణాలను తొలగించి వాటి స్థానంలో డబుల్ బెడ్రూం నిర్మాణాలు చేపట్టారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పొందిన లబ్దిదారులు వారి స్థలాల్లో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడంతో వారు మళ్లీ నిరాశ్రయులయ్యారు. అయితే డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపు చేయబడినప్పుడు 2008లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పొంది, డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణంలో స్థలాలు, వివిధ దశల్లోని ఉన్న ఇండ్లు కోల్పోయిన లబ్దిదారులను పరిగణనలోకి తీసుకోకుండా డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించలేదు. పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆగస్టు 4న ప్రజావాణిలో 2008లో పట్టాలు పొందిన లబ్దిదారులు సుమారు 300 మంది జాబితాను ఫోన్ నంబర్ తో సహా అందించామని, గతంలో డబుల్ బెడ్రూం ఇండ్లను లబ్దిదారులకు పంపిణీ చేయగా, మిగిలిన ఇండ్ల పంపిణీలో 2008 ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరిన, శనివారం పట్టణంలోని వార్డుల్లో వార్డు సభలు నిర్వహించి బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఎంపిక చేసిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని. 2008లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పొంది డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణంలో స్థలాలు, వివిధ దశల్లోని ఉన్న ఇండ్లు కోల్పోయిన లబ్దిదారులను పరిగణనలోకి తీసుకొని అర్హతకు అనుగుణంగా ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించాలని లేఖలో పేర్కొన్నారు.

### ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు

## వ్యాసరచన పోటీలలో ప్రథమ స్థానం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 30 :** విద్యార్థులకు ప్రాథమిక దశనుండే పోటీతత్వాన్ని అలవర్చాలని మరియు వివిధ రకాల పోటీ పరీక్షలలో పాల్గొనేదందుకు ప్రోత్సా హం అందించడంతోపాటు సంబంధించినటు వంటి వనరులను సమాచారాన్ని అందించినట్ల యితే వారు తప్పనిసరిగా విజయం సాధిస్తారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వినరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠ శాలలో విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాటా ్లడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ విద్యార్థులకు వివిధ రకాల ప్రతిభా పాటవ పోటిలను నిర్వహించాలని తద్వా రా వారిలో దాగి ఉన్న ప్రతిభ వెలికి తీయవచ్చని మరియు ముఖ్యంగా విద్యార్థుల్లో పరస్పర సహకారాన్ని పెంపొందించవచ్చని అభిప్రాయ పడ్డారు. నేటి సమాజంలో విద్యార్థులు

-2లో



## స్పెషల్ సబ్ జైలును సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 30 :** జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జగిత్యాల సి. రత్న పద్మావతి, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కే. వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మలు శనివారం స్పెషల్ సబ్ జైలు జగిత్యాలలో సందర్శించారు. ఈ సందర్బంగా ఖైదీలకు అందుతున్న సౌకర్యాల పై ఆరాతీశారు. వారికీ కలిగే అసౌకర్యల గురించి అడిగి తెలుసుకోగా వారు ఏలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు.వారికి ఉచిత న్యాయం గురించి వివరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఆర్థికంగా స్థోమత లేని ముద్దయిలకు ప్రభుత్వం తరుపున ఉచిత న్యాయసహాయం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలొ జిల్లా మేజిస్ట్రేట్ ఆర్. లావణ్య, మొదటి అదనపు న్యాయమూర్తి కే. శ్రీనిజా, రెండవ అదనపు న్యాయ మూర్తి కరంజి నిసీఖ్యషా, చంద్ర మోహన్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, పి. సతీష్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్. విజయ్ కృష్ణ, సీహెచ్. అనురాధ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జిల్లా కోర్టు సూపరింటెండెంట్స్ షఫీ, ఆర్. శ్రీనివాస్, జైలు సిబ్బంది, డిఎల్ఎస్ఏ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదానంలో వెలిచాల రాజేందర్ రావు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ :** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కరీంనగర్ టవర్ సర్కిల్ గణనాథుడి వద్ద శనివారం తిలక్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. రాజేందర్ రావు భక్తులు, మహి ళలకు దగ్గరుండి భోజనం వడ్డించారు ఈ సందర్భంగా భక్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. గణనా ధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు సవరన్ స్ట్రీట్ లోని గణనాథుడి వద్ద రాజేందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కిసాన్ నగర్, అంబేద్కర్ నగర్లో పలు వినాయక విగ్రహాల వద్ద రాజేందర్ రావు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సంద ర్భంగా రాజేందర్ రావ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కృప వల్ల కరీంనగర్ ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లాలని, ఇబ్బందులు రాకుండా చూడాలని స్వామివారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలంతా ఆనందంగా జీవించాలని వినాయకుని కోరుకున్నట్లు తెలిపారు.

**వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రసాదం పంపిణీ..**

కరీంనగర్ లోని మార్కెట్ సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు శనివారం ప్రసాదం పంపిణీ చేశారు. అంతకు ముందు ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు రాజేంద్ర రావు పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులందరికీ రాజేందర్ రావు ప్రసాధం పంపిణీ చేశారు.

**నేనున్నా మీకోసం..**

కరీంనగర్ ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. బుధవారం కిసాన్ నగర్ లోని పలు గల్లీలో పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్డు సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలతో మాట్లాడారు. రోడ్డు నిర్మాణానికి అధికారులతో మాట్లాడి సత్వరమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా చూస్తానని, అందుబాటులో ఉండి రోడ్డు నిర్మాణాన్ని తక్షణమే జరిపిస్తానని రాజేందర్ భరోసా కల్పించారు. కరీంనగర్ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తామని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ సరిల్ల ప్రసాద్ సరిళ్ళ రతన్ రాజు, వైద్యుల అంజన్ కుమార్, నడిపెల్లి అశోక్ రావు, తాంద్ర శంకర్, చిందం శ్రీనివాస్ గందె కల్పన, భాస్కర్ నాయక్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బట్టు వరప్రసాద్ అనంతుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధిలో కమిషనర్ మార్క్





**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు, 30 :** కోరుట్ల కమిషనర్ రవీందర్ గౌడ్ తనదైన పనితీరుతో దూసుకెళుతున్నారు. సమస్య ఏదైనా సరే తన దృష్టికి వస్తే చాలు... పరిష్కరించడంలో ముందుంటు న్నారు. ఈ ఏడాది జూన్ చివరివారంలో కోరుట్ల మునిసిపల్ కమిషనర్గా బాధ్య తలు తీసుకున్న రవీందర్ గౌడ్... ఇక్కడ కు రాగానే తనదైన మార్క్ చూపిస్తు న్నారు. పట్టణవాసుల సమస్యలపై ప్రధా నంగా దృష్టి సారించారు. ఆఫీసర్ స్థాయి హోదాలో కార్యాలయానికే పరిమితం గాకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ... ఏ సమస్యనైనా చిటికెలో తీర్చడానికి ప్రయ త్నిస్తున్నారు. ఆ క్రమంలో ఎవరూ ఫోన్ చేసినా సరే... సకాలంలో స్పందిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. పరిశు భ్రత గానీ... ఫిర్యాదులు గానీ... విష యం ఏదైనా సరే తన దృష్టికి వచ్చిందం టే చాలు... తక్షణమే స్పందిస్తున్నారనే పేరు తెచ్చుకున్నారు.

**పరిశుభ్రత ఫస్ట్ ప్రియారిటీ**

పరిశుభ్రత విషయంలో ఇదివరకు కోరుట్ల మునిసిపాలిటీకి ఎన్నో అవార్డులు వచ్చాయి. కానీ క్షేత్రస్థాయిలో చూస్తే ఎక్కడి కంపు అక్కడే అన్న చందంగా ఉండేది పరిస్థితి. రవీందర్ గౌడ్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టాక స్వచ్ఛతకు, పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నారు. తానే స్వయంగా ఆయా వార్డుల్లో పర్యటిస్తూ క్లీన్ అండ్ గ్రీన్ పర్యవేక్షిస్తున్నారు. మున్సిపల్ సిబ్బందికి ఎప్పటికప్పుడూ తగిన సలహాలు, సూచనలు ఇస్తూ పట్టణం బాగుండేలా చర్యలు తీసుకుంటున్నారు.

**గుంతలు లేకుండా...**

మిషన్ భగీరథ ప్రాజెక్ట్ పుణ్యమా అని కోరుట్ల రోడ్లు అధ్వాన్నంగా మారాయి. పైపులైన్లు వేసే క్రమంలో రోడ్లను తవ్వడంతో వీధులన్నీ ప్రమాదకరంగా తయారయ్యాయి. ఆ తర్వాత సిమెంట్ రోడ్లను వేయకపోవడంతో ఎక్కడికక్కడ గుంతలు దర్శనమిస్తున్నాయి. దీంతో వా హనదారులకు పగలే చుక్కలు కనబడు తున్నాయి. ఈ క్రమంలో కమిషనర్ రవీందర్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసు కుని... ఆయా గుంతలను పూడ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. పట్టణంలో ఎక్కడ గుంతలు కనబడినా... వాటిని మట్టితో పూడ్చే విధంగా మున్సి పల్ సిబ్బందిని పురమాయిస్తున్నారు.

**వానలో తడుస్తూ...**

వర్షాకాలం వచ్చిందంటే చాలు... పట్టణ వాసుల కష్టాలు వర్ణనాతీతం. కొన్ని వార్డుల్లో ఎక్కడి నీరు అక్కడే నిలిచిపో వడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడు తున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకున్న కమి షనర్... తనదైన శైలిలో స్పందిస్తున్నారు. వానలో తడుస్తూ విధినిర్వహణకు కంకణబద్ధులవుతున్నారు. వానాకాలం ఇబ్బందులకు చెక్ పెట్టడానికి మీ వెంట నేనుంటా అంటూ పట్టణవాసులకు భరోసా ఇస్తున్నారు. డ్రైనేజీలను క్లీన్ చేయిస్తూ... చెత్త పేరుకుపోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అంతేకాదు శిథిలావస్థలో ఉన్న పాత ఇళ్లను సందర్శించి కుటుంబ సభ్యులు అందులో ఉండకుండా కొందరిని షెల్టర్లకు తరలిస్తున్నారు.

**ఇదివరకు చూడలేదే...**

ఇలాంటి కమిషనర్ను ఇదివరకు చూడలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఎవరికి ఏ అవసరమొచ్చినా సకాలంలో స్పందిస్తూ తానే స్వయంగా రంగంలోకి దిగుతున్న సందర్భాలు కొకొల్లలు. సమస్య తన దృష్టికి వచ్చిందే తడవుగా అక్కడ ప్రత్యక్షమవుతున్నారు. అవార్డులు గివార్డులు జాన్తా నై అనుకుంటున్నారో... ప్రజాసేవే పరమావధిగా భావిస్తున్నారో తెలియదు గానీ... ఒక ప్రభుత్వాధికారిగా తనదైన పనితీరు కనబరుస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. ఆ కోవలో శభాష్ కమిషనర్ అని ముద్ర వేసుకున్నారు రవీందర్ గౌడ్.

### పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల

# సేవలు స్ఫూర్తివంతం



**చురకలు విలేకరి, ప్రతినిధి, ఆగస్టు 30:** విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న బీర్ పూర్ ఏఎస్ఐ రవీం దర్, సారంగాపూర్ హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ మొయినుద్దీన్ లను ఎస్పీ అశోక్ కుమార్ శాలువా, పులమాల లతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యా లయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా ఎస్పీ హాజరయ్యారు.ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూ రంగా ఉంటూ ప్రజలకు సేవలందిం చడం ఎంతో గర్వ కారణమన్నారు.ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదన్నారు. విజయ వంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికా రుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలు స్తాయని చెప్పారు. సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసి న మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీ సు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదన్నారు. పద వి విరమణ అనంత రం కుటుంబ సభ్యు లతో అనందంగా వారి భావిజీవితం ఆయు రారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఎస్పీ ఆకాంక్షి%శీ%చారు. అనంతరం పదవి విరమణ పొందిన ఏ.ఎస్.ఐ రవీందర్,హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ మొయినుద్దీన్ లను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ వేణు, పోలీసులు కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు...

**మొదటి పేజీ తరువాయి....**పోటేతత్వాన్ని తప్పనిసరిగా అలవర్చుకో వడమే కాకుండా పోటీ పరీక్షలలో పాల్గొ ని వివిధ ప్రతిభా ఆధారిత కార్యక్రమా లలో పాల్గొని పై చెయి నిరూపించాలని వారు సూచించారు. విద్యార్థుల్లో పర్యావ రణ పరిరక్షణ పట్ల బాధ్యత పెంపొం దించడం లక్ష్యంగా ప్రముఖ సైకిల్ కం పెనీ సైకిల్ కంపెనీ బిఎస్ఏ హర్కులేస్ వారి సౌజన్యంతో విద్యార్థులకు వ్యాసర చన పోటీలను నిర్వహించడం జరిగిం దని వారు చెప్పారు.ఈ వ్యాసరచన పోటీలలో అత్యుత్తమ వ్యాసాలను రూ పొందించిన ఎం.ఆరాధ్య మరియు బి.అక్షిత్ ప్రధమ ద్వితీయ స్థానాలను నిలవడమే కాకుండా సైకిల్స్ గెలుచు కున్నారని వారు హర్షం వ్యక్తం చేశారు. సుమారు 20 పైగా విద్యార్థులు చాలా చక్కటి వ్యాసాలను రూపొందించి ప్రోత్సా హక బహుమతులను గెలుచుకున్నారు. విద్యార్థులకు సైక్లింగ్ పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని సైక్లింగ్ చేయడం వలన ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ఎన్నో లాభాలు చేకూరుతాయని వారు చెప్పారు.చాలా చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు బిఎస్ఏ హర్కులెస్ కంపెనీ వారికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, హర్క్యులెస్ కంపెనీ ప్రతినిధులు శంకర్ మరియు తదితరులు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డ్ మరణం పట్ల సంతాపం

**చురకలు ప్రతినిధి,హనుమకొండ ఆగస్టు 30 :** కాళోజీ హెల్త్ యూనివర్సిటీ లో పని చేస్తున సెక్యూరిటీ గార్డ్ జిల్లపెల్లి సుధాకర్ మరణం పట్ల ప్రెసిడెంట్ గన్ రెడ్డి రోహిత్ , చీఫ్ ప్రెసిడెంట్ జంగం గణేశ్ , వైస్ ప్రెసిడెంట్ బన్న శ్రీనివాస్ , గోనెల స్రవంతి సంతాపం తెలిపారు. మన సంఘం ఈసీ తీర్మానం ప్రకారం అతని కుటుంబానికి అభయ నిధి నుండి 5000/- రూపాయలు, సభ్యత్వం నుండి అతని యొక్క పొదుపులు 1200/- రూపాయలు వారి వారి కుటుంబానికి అందజేశారు.

# పసుపు పంట క్రయవిక్రయాలు ఎన్‌సిడిఎక్స్ నుండి తొలగించాలి

**-ఇబ్రహింపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కాశీరెడ్డి బస్కర్ రెడ్డి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (30) :** పసుపు పంట క్రయవిక్రయాలు ఎన్ సి డి ఎక్స్ నుండి తోలగించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కాశీరెడ్డి బస్కర్ రెడ్డి అన్నారు. శనివారం మండలం లోని అమ్మకపెట్ గ్రామంలో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రైతులు పండించిన పసుపు పంట మార్కెట్ యార్డు లలో విక్రయాలు చేయగా అన్ లైన్ లోని ఎన్ సి డి ఎక్స్ లో కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో ఉన్న అన్ లైన్ ఎన్ డి ఎక్స్ ద్వారా క్రయ విక్రాయలలో మాయజంతో రైతులు, వ్యాపారులు తీవ్ర నష్టపోయే అవకాశం ఉందన్నారు. గత సీజన్ లో పసుపు పంట ఎన్ సి డి ఎక్స్ లో ఉండడం వల్ల చాలా వరకు అవకతవకలు బయట పడ్డాయని,అంతేకాక ట్రెడింగ్ ఉండడం వల్ల కార్పొరేట్ శక్తులు లాభపడి, రైతులు చాలా వరకు నష్ట పోవడం జరిగిందన్నారు.రైతులకు మంచిధర రాకుండా చేయడం జరిగిందని,ఇటీవల నిజామాబాద్ లోని గోదాములలో అధికారులు , కార్పొరేట్ వ్యాపారులు కుమ్మక్కు అయి దాదాపు 6 లక్షల బస్తాల వరకు నాసిరకం పసుపు పెట్టి మోసం చేసారని, నాణ్యమైన పసుపు పంటను అందించే రైతులకు మంచి గిట్టుబాటు ధర అందించి న్యాయం చేయాలని, సెబీ చర్యలు తీసుకుని పసుపు పంటను ఎన్ సి డి ఎక్స్ నుంచి తొలగించి రాబోయే సీజన్ లో రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ సమస్యను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్రం దృష్టికి తీసుకోని వెళ్లి తక్షణమే ఎన్ సి డి ఎక్స్ నుంచి పసుపు పంటను తొలగించే విధంగా చూడాలని రైతుల పక్షన బస్కర్ రెడ్డి డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో రైతులు కానుగంటీ శేఖర్,రెంఖ మల్లేష్,చెక్కివ అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలలో ఓటర్ల జాబితా ప్రదర్శన

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (30) :** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్,తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి, కోమటి కోండాపుర్, డబ్బ, అమ్మకపెట్,ఎర్రాపుర్ , ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామపంచా యతీ ఆవరణలో ఓటర్ల జాబితాలను అయాగ్రామల పంచాయతీ కార్యదర్శు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్య దర్శులు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నిమిత్తం అసెంబ్లీ ఓటర్ల జాబితాను ఆధారంగా తీసుకొని గ్రామపంచాయతీ వార్డుల వారీగా ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించగా వాటిని కార్యాలయంలో అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరా లను స్వీకరించి పై అధికారులకు నివేదిస్తామని, ఓటర్లు తమ ఓటును చూసుకొని తప్పులు గానీ సవరణలు గానీ ఉంటే తమ అభ్యంత రాలను



వెల్లడించాలని ప్రదర్శన జాబితా ఉదయం 10 గంటల నుండి సాయం త్రం 5 గంటల్లోపు గ్రామపంచాయతీ ఆవరణలో ఓటర్లు ఆగస్టు 31 లోపు తెలియజేయాలన్నారు. సెప్టెంబర్ మెదటి వారం సవరణలతో కుడిన మరో జాబిత విడుదల అవుతోదన్నారు. ఈకార్యక్రమంలో అయాగ్రామల పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి కుటుంబానికి జువ్వడి కృష్ణారావు పరామర్శ



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి మండల పెద్దాపూర్ ఆగస్ట్ 30 :** ఇటీవల శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కాకతీయ కాలువలో పడి మెట్టుపల్లి మాజీ జడ్పిటిసి సభ్యులుమెట్టుపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాటుపల్లి రాధా శ్రీనివాస్ రెడ్డి కుమారుడు శ్రీకర్ రెడ్డి గల్లంతవగా ఈరోజు పెద్దాపూర్ గ్రామంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు శ్రీనివాసరెడ్డిఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు ఇదే మండలంలోని వేంపేట గ్రామానికి చెందిన పల్లి చొక్కా గౌడ్ మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట మెట్టుపల్లి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి ఏ ఎంసి డైరెక్టర్ పల్లి శేఖర్ గౌడ్ వేంపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడురాజారెడ్డి అల్లూరి సురేందర్ రెడ్డి తిరుపతి రెడ్డి బాపురెడ్డి రాజమల్లయ్య శ్రీనివాసగౌడ్ కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజ మ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు లింబాద్రి మల్లాపూర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసయ్య సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు పార్టీలు సహకరించాలి



**చురకలు విలేకరి, వెల్గటూర్, ఆగస్టు 30 :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని స్థానిక మండల అభివృద్ధి అధికారి డి కృపాకర్ విజ్ఞప్తి చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ లిస్టు, ఎన్నికల నిరవహణ పై రాజకీయ పార్టీల నాయకులు పలు సూచనలు చేశారు. అనంతరం ఎంపిడిఓ కృపాకర్ మాట్లాడుతూ... ఓటర్ జాబితా ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో లిఖితపూర్వకంగా తెలియజేయాలన్నారు. అలాగే చనిపోయిన వారి ఓట్లు,దొంగ ఓట్లు తొలగించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఒక వార్డులోని ఓటు మరో వార్డులో ఉంటే వాటిని వెంటనే తెలియజేయాలన్నారు. వార్డుల వారిగా గ్రామ పంచాయితీ ఓటర్ల జాబితా షెడ్యూల్ పై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లురి రాంచెందర్ గౌడ్,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్,మాజీ ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి,మూగల సత్యం,మన్నే జితేందర్,వెంకట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి పరామర్శ

**-టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,మండల పెద్దాపూర్ ఆగస్ట్ 30 :** మెట్‌పల్లి మాజీ జడ్పిటిసి లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డిల కుమారుడు శ్రీకర్ వాగులో గల్లంతయ్యాడు బుధవారం వినాయకుని తరలించే క్రమంలో పెద్దాపూర్ సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి వాగులో పడిపోయింది. ఈ ప్రమాదంలో నలుగురిలో ముగ్గురు సురక్షితంగా ప్రమాదం నుండి బయటపడగా శ్రీకర్ మాత్రం వాగులో గల్లంతయ్యాడు విషయం తెలుసుకున్న టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మాజీ జడ్పిటిసి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారితో వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్ కిసాన్ సెల్ జాయింట్ కోనేటర్ వాకిట్ సత్యం రెడ్డి మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి నాయకులు నాగరాజ్ గిరిధర్ కల్లెడ గంగాధర్ రాజశేఖర్ రెడ్డి ఇప్పపెల్లి గణేష్ జాఫర్ అశోక్ రాహుల్ సమీర్ శ్రీకాంత్ రాజేందర్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ఓటరు జాబితా సవరణపై పార్టీ నాయకులతో సమావేశం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలకేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఓటర్ జాబితా పైన అన్ని పార్టీల నాయకులతో సమావేశం ఇబ్రహింపట్నం మండల ప్రత్యేక అదికారి నారయణ సమక్షంలో ,ఎంపిడిఓ మహమ్మద్ సలిం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఓటర్ జాబితా,పోలింగ్ స్టేషన్‌ల గురించి నాయకులకు వివరించారు. పలు పార్టీల నాయకులు,సీనియర్ సహాయకులు లక్ష్మయ్య కార్యలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిథి భోజన్ ద్వార మధ్యహ్నా భోజనం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (30) :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లో పౌష్టికాహారం" అందుతుంది జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని కోమటికోండాపుర్ మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల లో చదువుచున్న విద్యార్థులకు మధ్యాహ్నభోజనంలో మంచి పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందివ్వడం జరిగింది. పాఠశాలలో పనిచేసే హిందీ ఉపాధ్యాయురాలు రాణి తన జన్మదినం సందర్బంగా,తిథి భోజన్.కార్యక్రమం లో భాగంగా 60 మంది విద్యార్థులకు పౌష్టికాహారం అందివ్వడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి వారిని అభినందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం అన్ని రాష్ట్రాల్లో ఒక్కొక్క పేరుతో అమలవుతుంది. కావున గ్రామంలోని ప్రజలు వారి పుట్టినరోజు, పెళ్లిరోజు, ఇతర శుభ దినముల సందర్బంగా పాఠశాల కు కూరగాయలు, సీజనల్ పండ్లు, స్వీట్స్, పెరుగు అందివ్వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్,విశాల్,నర్మద,రాణిలు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 30 :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేస్తూ, పిఆర్సిని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టిఆర్టిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేష్,జిల్లా ప్రధాన కార్య దర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ కోరారు. టిఆర్టిఎఫ్ ఆధ్వర్యంలో ధర్మపురి మం డలంలోని వివిధ పాఠశాలలో సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సి నివేదికను తెప్పించుకొని 51 శాతం ఫిట్మెంట్తో పిఆర్సిని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న ఐదుడి.ఎలను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే 317 జీవో వల్ల బాధపడుతున్నటువంటి ఉపాధ్యాయ ఉద్యోగులను వారికి తమ సొంత జిల్లాల్లో పోస్టింగ్ ఇవ్వాలని అలాగే రిటైర్డ్ అయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు వారికి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గజ బీమ్ కార్ గోవర్ధన్, రాష్ట్ర కన్వీనర్ దాసరి భీమన్న, ధర్మపురి మండల శాఖ అధ్యక్షుడు సతీష్,ప్రధాన కార్యదర్శి మెరుగు రమేష్, సభ్యులు వొజ్జల మహేష్,సాధు శ్రీకాంత్,నితిన్, అన్వర్ ఖాన్, భూమరెడ్డి, ఈశ్వరుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయాలకు వెళ్లే దారి ఇలానా....?



**చురకలు విలేకరి, వెల్గటూర్, ఆగస్టు 30 :** మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారికి ఏపుగా చెట్లు పెరిగి దారికి అడ్డంగా ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో తహసీల్దార్ కార్యాల యం,మండల పరిషత్,వెలుగు, ఉపాధిహామీ కార్యాలయాలు ఉన్నాయి. ప్రతిరోజు ఆయా కార్యాలయాల ఉద్యోగులు,ప్రజలు,వాహనాలతో పాటు కోటిలింగాల ఆర్ అండ్ ఆర్ కాలనికి చెందిన కాలనీ వాసులు ఈ మార్గం లోనే రాకపోకలు సాగిస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యం ఉన్న ఈ రహదారి లో చెట్లు రోడ్డుకు ఇరువైపులా పెరిగి వాహన దారులతో పాటు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఏపుగా పెరిగిన చెట్లు కొట్టివేయడంలోను అభివృద్ధి చేయడంలో ప్రజాప్రతినిధు లు,అధికారులు చర్యలు చేపట్టక పోవడంపై ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.కొద్దిరోజులుగా కురు స్తున్న వర్షాలకు ప్రభుత్వ కార్యా లయాలకు వెళ్లే రోడ్డులో ఏపుగా చెట్లు పెరగడమే కాకుండా తహసీల్దార్ కార్యా లయం సమీపంలో ఏర్పడ్డ గుంతల్లో వర్షపు నీరు చేరి నిల్వ ఉండడంతో గుంతలు కనిపించక పలువురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై అవకాశం ఉందని.ఇప్పటికైనా అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి ప్రజల ఇబ్బందులు,భవిష్యత్ అవసరాలు గుర్తెరిగి ఈ రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని స్థానికులతో పాటు కోటిలింగాల ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులు కోరుతున్నారు.

### కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్

# సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా వేల్పుల రణధీర్

### -కో-కోఆర్డినేటర్‌గా ఎం.ఏ. అబ్దుల్ నవీద్



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 30 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ల నియామకాన్ని శనివారం ప్రకటించారు. ఇందులో భాగంగా కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఐలాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల రణధీర్, అలాగే కో-కోఆర్డినేటర్‌గా కోరుట్ల పట్టణానికి చెందిన ఎం.ఏ. అబ్దుల్ నవీద్‌లు నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన రణధీర్, అబ్దుల్ నవీద్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం తమ వంతు కృషి చేస్తాము.సోషల్ మీడియా విభాగాన్ని మరింత బలంగా తీర్చి దిద్దుతూ,ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాము" అని తెలిపారు.తమ నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, అలాగే మండల అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 30 :** ధర్మపురి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి యాగి జానకి విద్యార్థులకు పలు చట్టాల గురుంచి వివరించారు. చట్టాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలో,సైబర్ క్రైమ్ చట్టాలు, మహిళా చట్టాలు, పొక్సో చట్టాలు గురుంచి అవగాహనా కల్పించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజిపి ఇమ్మడి శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంనర్సింహా రెడ్డి, ఎస్ఐ ఉదయ్ కుమార్,పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అరుణ, న్యాయవాదులు జజాల రమేష్, రామడుగు రాజేష్ సంబరాజుల కార్తీక్, ఒరగంటి చంద్రశేఖర్,కలమడుగు కీర్తి, కస్తూరి శరత్, కోర్ట్ సిబ్బంది, మహిళా కానిస్టేబుల్, బ్లూ క్లోట్ సిబ్బంది పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 30 :** కోరుట్ల నియోజకవర్గం లోని కోరుట్ల మెట్టుపల్లి పట్టణాలతోపాటు కోరుట్లమల్లాపూర్ మండలా ల లోని వివిధ గ్రామాల్లో ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావుపాల్గొని గణేష్ మండపాలలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయా మంటపాల వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జువ్వడి కృష్ణారావు వెంట కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో పర్యావరణ రహిత గణపయ్య



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (30) :** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గుడేడి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకుణ్ణి ప్రతిష్టించారు. అలాగే 9 రోజులు పాటు నిత్యాన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అన్నదాన కార్యక్రమంలో ప్లాస్టిక్ ప్లేట్లు,గ్లాసులు పూర్తిగా నిషేధించారు. స్టీల్ ప్లేట్లు స్టీల్ గ్లాసులనే వాడుతున్నారు. రానున్న రోజుల్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తామని పర్యావరణ పరిరక్షణ తమ వంతు బాధ్యత అని రెడ్డి సంఘ సభ్యులు పెర్కోన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా క్రమబద్ధీకరణతో మొక్కలు నాటాలి

### -ఇబ్రహింపట్నం ఎంపీడీఓ మహమ్మద్ సలిం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (30) :** రోడ్డుకు ఇరువైపులా క్రమబద్ధీకరణ తో మెక్కలు నాటాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలిం అన్నారు. శనివారం మండలం లో గోధూర్ గ్రామంలో ఎంపిడిఓ ఉపాధి హామీ పనులలో భాగంగా రోడ్డు కి ఇరువైపుల మొక్కలు నాటే పక్రియను పరిశీలచారు. మొక్కలు నాటే ప్రక్రియలో పిచ్చి మొక్కలు తొలగించి చదును చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి హర్షద్ , టెక్నికల్ అసిస్టెంట్ వినోద్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ వంశీ పాల్గొన్నారు.

# ఎర్దండిలో ఉచిత వైద్య శిభిరం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలో ఇబ్రహింపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉచితం వైద్యశిభిరం నిర్వహించారు.డాక్టర్ హరీష్ వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఎంపిడిఓ మహమ్మద్ సలీం,ఆరోగ్య సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యుత్ కాంగ్రెస్ ప్రచార సమన్వయకర్తల నియామకం

**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 30 :** జగిత్యాల జిల్లా యుత్ కాంగ్రెస్ సహా ప్రచార సమన్వయకర్తగా రాయికల్ పట్టణానికి చెందిన బొద్దుల శివకుమార్, రాయికల్ మండల యుత్ కాంగ్రెస్ ప్రచార సమన్వయ గా ప్రహ్లాద హరీష్,సహా ప్రచార సమన్వయ గా ఏండి సజ్జన్ లకు నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి శనివారం ప్రకటనలు తెలిపారు. జిల్లా ప్రచార సమన్వయంలో రాయికల్ యువకులకు చోటు దక్కడంతో రాయికల్ పట్టణ,మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామాల్లో ప్రజలు కుల వివక్ష లేకుండా జీవించాలి

**-జిల్లా విజిలెన్స్ ఎస్ సి ఎస్ టి కమిటీ సభ్యుడు అజ్మీరా తిరుపతి నాయక్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 30 :** ఎల్లారెడ్డిపేట మండలం లోని అల్మాష్ పూర్ గ్రామంలో ప్రజలు కుల వివక్ష లేకుండా కలిసి మెలిసి జీవించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా విజిలెన్స్ ఎస్సి ,ఎస్టి కమిటీ సభ్యుడు అజ్మీరా తిరుపతి నాయక్ కోరారు. అల్మస్పూర్ గ్రామంలో శనివారం సివిల్ రైట్స్ డే, మానవ హక్కుల పరిరక్షణ సమావేశం నిర్వహించారు. సమావేశం లో జిల్లా విజలెన్స్ ఎస్సీ ,ఎస్టీ కమిటీ సభ్యుడు అజ్మీరా తిరుపతినాయక్ పాల్గొని మాట్లాడారు.గ్రామంలో ఎలాంటి కుల వివక్ష ఉండకూడదని ,అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి జీవించాలని తెలిపారు.గ్రామంలోనీ హెూటళ్లలో రెండు గ్లాసుల పద్ధతిని పాటించవద్దని,అలా చేస్తే అధికారులు చట్ట పరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఎస్సీ,ఎస్టీలకు జరిగే ఇబ్బందులపై తన దృష్టికి తీసుకు రావాలని అట్టి సమస్యల పరిష్కారానికి జిల్లా,మండల స్థాయి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.గ్రామాలలోనీ ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పిల్లలు శ్రద్ధగా చదువుకొని సమాజంలోమంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు.రిజర్వేషన్ల ద్వారా లభిస్తున్న ప్రభుత్వ పథకాలను, సదుపాయాలను,అవకాశాలను ఎస్ సి,ఎస్టి వర్గాలవిద్యార్థులు,ఆ సామాజిక వర్గం ప్రజలు వినియోగించుకోవాలని తిరుపతి నాయక్ సూచించారు. విద్యాబ్యాసం చేస్తున్న విద్యార్థులుచెడు మార్గాన్ని ఎన్నుకోవద్దన్నారు. గంజాయి ,డ్రగ్స్‌కు అలవాటు పడ వద్దవద్దని, వాటికి దూరంగా ఉండాలని ,అప్పుడే భవిష్యత్తులో ఉన్నతంగా ఎదుగుతారని తెలిపారు.ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అందరితో కులవివక్ష లేకుండా అందరంకలిసి మెలిసి జీవిస్తామంటూ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి సంజీవ్, ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ భాషా,తహసీల్దార్ ఆఫీస్ కార్యాలయ ఉద్యోగి సంతోష్, గ్రామాని కి చెందిన ఏ ఎన్ ఎం సుమలత ,ఆశా కార్యకర్త రాణి,అంగన్వాడీ టీచర్ లుకిరణ్మయి,వాణి,గ్రామ ప్రజాప్రతి నిధులు పిల్లి కిషన్,రాజయ్య,ప్రమోద్, సురేష్, కృష్ణహరి,బాబు,నర్సయ్య, సురేష్, సతీష్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# మానేరు నదిలో చిక్కుకున్న మరో ఇద్దరు వ్యక్తులు

**-రక్షించుటకు ప్రయత్నిస్తున్న సి ఐ శ్రీనివాస్ గౌడ్ బృందం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 30 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేట సమీపంలోని మానేరు నదిలో భీముని మల్లారెడ్డి పేటకు చెందిన ఇద్దరు వ్యక్తులు సోమారపు సత్తయ్య,అల్లాడి రాజంలు చిక్కుకు పోయినట్లు గ్రామ మాజీ సర్పంచ్ ఎల్లయ్య పోలీసులకు సమాచారం ఇచ్చారు.సమాచారం అందుకున్న ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్,ఎస్ ఐ మొతిరాం,గంభీరావుపేట ఎస్ ఐ అనిల్ కుమార్‌లు ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం తో మల్లారెడ్డిపేట సమీపంలోని మానేరు నది వద్దకు చేరుకొని రెస్క్యూ ఆపరేషన్ మొదలుపెట్టారు.నదిలో చిక్కుకు పోయిన ఇద్దరిలో సోమారపు సత్తయ్యను సురక్షితంగా రక్షించి ఒడ్డుకు చేర్చారు. ఎస్ డి ఆర్ ఎఫ్ బృందానికి సి ఐ



శ్రీనివాస్ గౌడ్ దగ్గరుండి సలహాలు ,సూచనలు ఇస్తూ నదిలో చిక్కుకు పోయిన మరో వ్యక్తి అల్లాడి రాజం ను కూడా రక్షించుటకు ప్రయత్నిస్తున్నారు.

# నీతివంతుడైన శ్రీధర్ బాబుపై నిందలు వేస్తే ఖబర్దార్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 30 :** మంథని ప్రజల ఆరాధ్య దైవమైన నీతిమంతుడైన మంత్రి శ్రీధర్ బాబు పై నిందలు వేస్తే పుట్టమధు ఖబర్దార్ అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ కమాన్ పూర్ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు హెచ్చరించారు. ఈ మేరకు కమాన్ పూర్ మండల కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పుట్ట మధు అవగాహన రాహిత్యం గా మాట్లాడడం విడ్డూరంగా ఉందని దొంగ అంటే దొంగల ఉందని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబును ఆబాస్ పాలు చేస్తే ప్రజలు ఊరుకోరని ఆయన ఆరుసార్లు మంథని నుండి



ఎమ్మెల్యేగా గెల్పొంది ప్రాతినిధ్యం వహించాడు అని మీకు ఒకే ఒకసారి అవకాశం ఇస్తే దాన్ని బంగారు బాతు గుడ్డులా వాడుకున్నావని అన్నారు. ఈ వ్యవహారం చూస్తే చదువురాని సన్యాసులు ఎలా మాట్లాడుతారో అర్థం అవుతుందని అన్నారు. ఎల్లంపల్లి నుండి ఏడు క్యూసెక్కుల నీరును బయటికి పంపించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే కమాన్ పూర్ స్థానిక నాయకులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏదో లబ్ధి పొందాలని చూస్తున్నారని వారికి ప్రజలు మద్దతు పలికే ప్రసక్తే లేదని అన్నారు. కమాన్ పూర్ సింగల్ విండో ద్వారా 5945 బస్తాలు రైతులకు అందించడం జరిగిందని ఈనాడు కూడా కమాన్ పూర్ లో యూరియా కొరత లేదని పేర్కొన్నారు. ఒకప్పుడు కిరాయి ఇండ్లలో ఉన్న నీకు రాజగృహ ఎక్కడ నుంచి వచ్చిందని ప్రశ్నించారు. అవినీతికి ప్రేమేయం ఇవ్వకుండా నీతి న్యాయంగా ప్రజలకు చేరువైన శ్రీధర్ బాబు పై ఎటువంటి ఆరోపణలు చేస్తే ప్రజలే తరిమి కొడతారని హెచ్చరించారు.మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, , మల్యాల తిరుపతి, అబ్దుల్ రఫీక్, కిషన్ రెడ్డి, అంబీర్ శ్రీనివాస్, గడప కృష్ణమూర్తి,, తీగల రాజయ్య, మల్యాల మహేష్, నాగునూరి నర్సయ్య, చాట్ల రాజమల్లు, గెల్లు లింగయ్య, బంగారి రమేష్,చాట్ల గట్టయ్య, బంగారి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మేదరి మహేంద్ర సంఘం మండల అధ్యక్షుడిగా మధిర వెంకటేశ్

**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 30 :** వీణవంక మండల మేదరి మహేంద్ర సంఘం మండల అధ్యక్షుడి గా మధిర వెంకటేశ్ ను ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి కూచనపల్లి రాజమౌళి, కోశాధికారి వెంకటేశ్వర్లు,



ప్రచార కార్యదర్శి శనిగరపు మల్లయ్య,గౌరవ అధ్యక్షులు కూచన పల్లి కుమారస్వామి ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటేశ్ మాట్లాడుతూ..నన్నునమ్మి నాకు ఓట్లు వేసి గెలిపించినందుకు మేదరి కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కులస్తుల అభ్యున్నతికై కృషి చేస్తానని తెలియజేశారు.

## ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డి పేట ఆగస్టు 30 :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత రాజన్న సిరిసిల్ల అంబేద్కర్‌నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. రికార్డులను పరిశీలించి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల నిల్వ నిల్వలను మందుల నిల్వలను పరిశీలించి తరువాత డ్రై డే ను ఇళ్లల్లో పర్యవేక్షించినారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అభినయ్, సోనీ మనీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాపై అభ్యంతరాలపై సమావేశం

**-ఎంపీడీవో శ్రీధర్**




**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 30 :** వీణవంక మండలంలోని అన్ని గ్రామపంచాయతీ ల ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు తెలుపుట గురించి అన్ని జాతీయ రాజకీయ పార్టీలతో శనివారం ఎంపీడీవో కార్యాలయంలోఎంపీడీవో శ్రీధర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. తుది ఓటర్ లిస్ట్ జాబితాను విడుదల చేశామని అన్నారు. రాజకీయ పార్టీల నాయకులు ఏవైనా అభ్యంతరాలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు.రాజకీయ పార్టీలతో సమావేశం పలు అభ్యంతరాలను పరిగణలో తీసుకొని జాబితాను సరిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మర్కజి మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో గులాం అహ్మద్‌కు సన్మానం



**చురకలు విలేఖరి,కరీంనగర్, ఆగస్టు 30 :** నగరంలోని పురాతన మర్కజీ మీలాద కమిటీ కరీంనగర్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి హుస్సేనీపుర బొంబాయి స్కూల్ మదర్సా గౌస్ రిఫాయి ఖాలీదే గుల్షన్ లో మీలాద్ కమిటీ అధ్యక్షుడు ఫరీద్ బాబా ఆధ్వర్యంలో, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కు ఆత్మీయ సన్మానం జరిగింది. ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ మీలాద్ ఆధ్యాత్మిక కార్యక్రమాలు మహమ్మద్ ప్రవక్త జీవిత విశిష్టతను ముస్లిం సమాజానికి తెలియపరచడానికి మూలం అవుతాయన్నారు. పరమత సహనం పాటించడానికి మహా ప్రవక్త మహమ్మద్ ఇచ్చిన పిలుపును గుర్తు చేశారు. సెప్టెంబర్ 8వ తేదీన మీలాద్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు ముంబై బాబా ఫరీద్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంఐఎం నాయకుడు మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, నాయకులు ఖాజా మజహరోద్దీన్, తాజ్, అసద్, జమీల్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## మదీన సందర్శించిన గులాం రబ్బానీ



**చురకలు విలేఖరి,కరీంనగర్, ఆగస్టు 30 :** మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని మర్కజీ మీలాద్ కమిటీ ప్రధాన కార్యదర్శి గులాం రబ్బాని ఖాద్రి శంశి సౌదీ అరేబియాలోని ప్రఖ్యాత మదీనా నగరంలోని మహమ్మద్ ప్రవక్త మజారే ముబారక్ ను సందర్శించారు. మహమ్మద్ ప్రవక్త జన్మించి సుమారు 15వందల సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా ఇస్లాం కు పుట్టినిల్లు అయిన ప్రఖ్యాత మదీనా నగరాన్ని సందర్శించడం సంతోషదాయకంగా ఉందని గులాం రబ్బాని తెలిపారు.

# వరద నీటికి ధ్వంసమైన రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు30 :** ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు రాయికల్ మండలం మూట పల్లి గ్రామంలోని మూటపల్లి-ఇటిక్యాల్, భూపతిపూర్ ఎక్స్ రోడ్డు -మూట పల్లి, మూట పెల్లి -కొత్తపెట్, మూట పెల్లి-ఒడ్డెర కాలనీ రోడ్డముల వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో రోడ్లు ధ్వంసం కాగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.గ్రామంకున్న మూడు వైపుల రహదారులు మూసుకుపోవడంతో అత్యవసర వైద్య అందాల్సివస్తే ఆదుకునేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.లోతట్టు ప్రాంత రోడ్డు కల్వర్టుల ఎత్తు,విస్తారం పెంచి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తీసుకువచ్చారు. రోడ్ డ్యాములు ధ్వంసం కావడంతో సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి మరమ్మత్తు పనులు తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,మాజీ సర్పంచ్‌లు బెక్కం తిరుపతి,మండ జల రమేష్,నాయకులు చింతలపల్లి గంగారెడ్డి,కొయ్యేడి మహిపాల్ రెడ్డి,ఏలేటి రాజేందర్ రెడ్డి, తిరుపతి,సురేష్,లక్ష్మణ్, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారసులదే

**-నిరాశ్రయులైన మీకు ఆశ్రయం కల్పించేందుకు న్యాయ సాయం**
**-సీనియర్ సివిల్ జడ్జ్ వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ**



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు30 :** తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి వారసులే తీసుకోవాలని జగిత్యాల జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ అన్నారు. జగిత్యాల జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని నివేదిత వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధాశ్రమాల్లో వయోవృద్ధుల న్యాయ సేవా కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ప్రభుత్వ చట్టాలపై,వయోవృద్ధుల సంరక్షణ పథకాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.వృద్ధాశ్రమంలోని మౌలిక వసతులను పరిశీలించి సలహాలు అందించి వృద్ధుల సమస్యలను అడిగి తెలుసుకొని పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సివిల్ లా ప్రకారం నిరస్రాయులైన మీకు ఆశ్రయం కల్పించేందుకు న్యాయ సలహాలు అందించేందుకు అనాథాశ్రమంలో వృద్ధుల న్యాయ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.వారానికి ఒకసారి లాయర్లు వృద్ధాశ్రమాన్ని సందర్శిస్తారని తమ సమస్యలు వివరిస్తే మీ తరఫున న్యాయపోరాటం చేస్తారని తెలిపారు.మీ సమస్యలకు వారధిగా అడ్వకేట్‌ను కేటాయించమని సంబంధిత న్యాయవాదికి సమస్యలను తెలుపాలన్నారు.తల్లిదండ్రులను పోషించే బాధ్యత పిల్లలదే అని బాధ్యతను నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకోవడం పిల్లల యొక్క నైతిక,చట్టపరమైన బాధ్యత అని న్యాయస్థానాలు, ప్రభుత్వ అధికారులకు మీ సమస్యలను తెలుపాలన్నారు. తల్లిదండ్రులకు ఆస్తులున్నా లేకున్నా పిల్లలే వారిని పోషించాలని,ఆస్తులను పిల్లలకు రాయడం తప్పేనని పేర్కొన్నారు.తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు,అవసరమైతే జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని తెలిపారు.ఉమ్మడి కుటుంబ వ్యవస్థే వృద్ధులకు రక్షణ అని పెద్దలను వృద్ధాశ్రమాల్లో చేర్పించడం సరికాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వ వయోవృద్ధుల సంరక్షణ చట్టాలున్నాయని తల్లిదండ్రుల పేరట ఉన్న ఆస్తిని వారసులు తీసుకొని సంరక్షణలో నిర్లక్ష్యం చేస్తే స్థానిక తహసిల్దార్,ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తే సంరక్షణ ఖర్చులతో పాటు వారసుల వద్ద నుండి ఆస్తిని తిరిగి తీసుకునే హక్కు ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రెండో వ తరగతి న్యాయమూర్తులు గంప కరుణాకర్,ఏజిపి ఓం ప్రకాష్, లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ చంద్ర మోహన్,పి.సతీష్,విజయ్ కృష్ణ,ఏ పి పి బిట్ల నర్సయ్య,ప్యానల్ అడ్వకేట్ గోనె భూమేశ్వర్ పారిపెల్లి లక్ష్మీనారాయణ, పిఎల్ వి గంగరాజాం, తదితరులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ మండలంలో 20వేల 145 ఓటర్లు




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 30 :** కమాన్ పూర్ మండలంలో 9 గ్రామ పంచాయతీలకు 20,145 ఓటర్లు ఉన్నారు. ఇందులో 9875 పురుషులు 10270 మహిళలు ఉన్నారు. ఇందులో గొల్లపల్లి 507 ఓటర్లకు గాను 8 వార్డులు ఉన్నాయి అలాగే గుండారంలో 2529 మంది ఓటర్లకు గాను 10 వార్డులు ఉన్నాయి. జూలపల్లి గ్రామ పంచాయతీల 3447 ఓటర్లు ఉన్నారు. ఇందులో 14 వార్డులు విభజించారు. కమాన్ పూర్ 6480 ఓటర్లు కాగా 14 వార్డులు ఉన్నాయి. నాగారం 1552 ఓటర్లు ఉండగా 10 వార్డులుగా విభజించారు. పెంచికల పేట1 7 80 పదివార్డులుగా విభజించారు.పేరా పల్లి 870 ఓటర్లు ఉండగా 8 వార్డులుగా విభజించారు. రొంపి కుంట 2301 ఓటర్లు ఉండగా 10 వార్డులుగా కేటాయించారు. సిద్దిపల్లి 679 ఓటర్లు ఉండగా 8 వార్డులుగా కేటాయించారు.కాగా ఇవే సుమారు ఈ సెప్టెంబర్ 2న ప్రదర్శించనున్నట్లు సమాచారం. వార్డులు కేటాయించడంతో ఇప్పటికే గ్రామాల్లో ఎన్నికల వేడి ప్రారంభమైంది.

## పోలింగ్ స్టేషన్స్ ఓటర్ జాబితాపై వివిధ పార్టీల నాయకులతో మీటింగ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగస్టు 30 :** పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్స్ ఓటర్ జాబితాపై తేదీ 30.08.2025 శనివారం రోజున ఉదయం 11 గంటలకు ఎల్లారెడ్డిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో కాంగ్రెస్, బిఆర్ఎస్,బిజెపి తెలుగుదేశం, వివిధ పార్టీ నాయకులతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్తయ్య మీటింగ్ నిర్వహించార.ఈ సమావేశంలో ఎంపిడిఓ రాజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి,టిడిపి పార్టీ మండల అధ్యక్షులు చెట్కూరి నారాయణ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వర్స కృష్ణ హారి,బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొని మండలంలో పోలింగ్ స్టేషన్ల గురించి చర్చించారు ఓటర్ జాబితాలను పరిశీలించారు.

## రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్ధం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 30 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.బీహార్లోని ఓటరు యాత్ర సభలో మహమ్మద్ రిజ్వీ ప్రధాని నరేంద్ర మోదీ తల్లిని దూషించి నట్లు ఆరోపిస్తూ అందుకు నిరసనగా,రీజ్వీకి వ్యతిరేకంగా బిజెపి నాయకులు రాహుల్ గాంధీ విగ్రహాన్ని దగ్ధం చేశారు.దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ రాహుల్ రెడ్డి,పోలీస్ కానిస్టేబుళ్లు అడ్డుకునే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల కార్యదర్శి దాసరి గణేష్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు సందుపట్ల లక్ష్మారెడ్డి, బి జె వై ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మానుక కుమార్,ఎస్ సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఉడుగుల యాదగిరి, నాయకులు కిరణ్ నాయక్,రంజిత్ కుమార్,వంగల రాజు యాదవ్, బుర్క వేణు,వంగల శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## మహిళ ప్రాణాలు కాపాడిన బ్లూకోల్ట్ కానిస్టేబుల్



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 30 :** ధర్మపురి పోలీస్ స్టేషన్ లో బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రణదీర్ గౌడ్ మహిళా ప్రాణాలు రక్షించాడు. చొప్పదండి మండలం అర్నకొండ గ్రామానికి చెందిన ముప్పిడి అనిత (50) కుటుంబం కలహాల నేపథ్యంలో రాయపట్నం గోదావరి బ్రిడ్జి వద్ద గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి చేరుకోగా అక్కడే విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ రణధీర్ గమనించి ప్రాణాలు కాపాడి.ఆత్మహత్య ప్రయత్నానికి గల కారణాలను తెలుసుకొని ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చి బంధువులకు అప్పగించారు.సమయానికి స్పందించి మహిళ ప్రాణాలు రక్షించిన రణధీర్ ను సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐ ఉదయ్ కుమార్ ,స్థానికులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**-చిన్నపిల్లలకు స్వయంగా అన్నం వడ్డించిన సిపి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 30 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం కు పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా , మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ లతో కలిసి పాల్గొని సీపీ స్వయంగా ఎండిహెచ్డబ్ల్యూఎస్ ( మంథని డివిజన్ హ్యాండ్ క్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ), బాలల సంరక్షణ ఆశ్రమం, గోదావరిఖని, లోని పిల్లలకి భోజనం వడ్డించి వారితో కలిసి అధికారులు భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ , జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, ఏఓ శ్రీనివాస్, వివిధ విభాగల ఇన్స్పెక్టర్ లు, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, శేఖర్,మల్లేశం, ఆర్ఎస్ఐలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, సీపీఓ, వివిధ పాల్గొన్నారు.

# మంచిర్యాలలో వందే భారత్ ఎక్ప్రెస్ హాల్టింగ్

## ఎంపీ వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపిన మంచిర్యాల ప్రజలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 30 :** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిరంతర కృషి ఫలితంగా మంచిర్యాల్ రైల్వే స్టేషన్‌లో వందే భారత్ రైలు ఆగడానికి అనుమతి మంజూరు చేయబడింది. దీంతో మంచిర్యాల రైల్వే ప్రయాణికులు వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు. గత సంవత్సరం పాటు ఎంపీ రైల్వే మంత్రివర్యులు అశ్విని వైష్ణవ్ , సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్, రైల్వే బోర్డు చైర్మన్‌లను పలుమార్లు కలసి వినతులు అందజేశారు. ఈ పట్టుదలతో చేసిన అనుసరణల ఫలితంగానే ఈ మంచిర్యాల్ ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ నెరవేరింది. పరిశ్రమల అభివృద్ధిలో వేగంగా ఎదుగుతున్న మంచిర్యాల్, భవిష్యత్ వృద్ధికి కీలక కేంద్రంగా నిలుస్తోంది. వందే భారత్ ఆగడానికి అనుమతి లభించడం వల్ల స్థానిక ప్రజలకు, విద్యార్థులకు, కార్మిక వర్గాలకు, పరిశ్రమలకు ప్రయాణ సౌలభ్యం పెరగనుంది. ప్రజల అవసరాలను కేంద్రానికి వినిపించి విజయవంతం చేసిన ఎంపీ వంశీకృష్ణ కి మంచిర్యాల్ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ ఆగింపు మన జిల్లాకు అభివృద్ధి దిశగా మరో బలమైన అడుగుగా నిలుస్తుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు .ప్రజల ఆశయాలను సాధించడంలో ఎంపీ కృషి చరిత్రలో నిలిచిపోతుందని అందరూ అభిప్రాయపడ్డారు.

# ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 30 :**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పదని కమాన్ పూర్ ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్ అన్నారు. శనివారం కమాన్ పూర్ మండల కేంద్రం అందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమాన్ పూర్ లో పనిచేస్తున్న సంటి నంబయ్య సోషల్ స్కూల్ అసిస్టెంట్ శనివారం ఉద్యోగ విరమణ పొందినారు. పాఠశాల ఆవరణ లో వీడ్కోలు సమావేశము అత్యంత ఘనంగా నిర్వహించారు. దీనికి సన్మాన గ్రహీత నంబయ్య కుటుంబ సభ్యులు బంధుమిత్రులు సహచరులు... పెద్ద సంఖ్యలో హాజరైనారు... సభకు అధ్యక్షత వహించినటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఉద్యోగ విరమణ ఉద్యోగి జీవితంలో తప్పనిసరి అని,, కష్టపడి పనిచేసే మనస్తత్వం నిరాడంబరుడు, నంబయ్య రిటైర్ కావడం బాధగా ఉందనిలి,వారి భావి జీవితం సుఖ సంతోషాలతో గడపాలని కోరారు. శాలువా, మెమొంటో, సన్మాన పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయురాలు, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, రాజేశ్వరరావు,సతీష్,రజనీవందన, రజిత కుమారి,భరత్ కుమార్ శంకర్, మల్లేశ్వరరావురమేష్,కలిక్, రేణుక, విజయ, శ్రీనివాసరావు, ఈశ్వర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# 2.55 కోట్లతో పలు అభివృద్ధి పనులు

## -పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం
## -ఎమ్మెల్యే విజయరమణ రావు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 30 :** పెద్దపల్లి నియోజకవర్గం లోని ఓదెల మండలం ఉప్పరపల్లి, గోపరపల్లి,హరిపురం మరియు కొల నూరు గ్రామాల్లో శనివారం రోజున ?2.55 కోట్ల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు,సిసి రోడ్లకు,స్కూల్ ప్రహరీ గోడలు,శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ...కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామాలను పట్టు బొమ్మలుగా తయారు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు లాంటి హామీలను నెరవేర్చమని తెలిపారు. కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు. అధికారంలోని వచ్చిన వెంటనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను,రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు, పలు గ్రామాల ప్రజలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 30 :** కుల వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని పలువురు రెవెన్యూ మరియు పోలీస్ శాఖ అధికారులు హెచ్చరించారు. ఈ మేరకు గుండారం గ్రామంలో అంటరానితనం నిర్మూలనపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటికీ చాలా గ్రామాల్లో అంటరానితనం చూపుతున్నారని వారిపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎవరైనా గ్రామాల్లో ఆలయాల్లోకి దళితులను అనుమతి ఇవ్వని పక్షంలో వారు శిక్ష అర్హులు అవుతారని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు కలిసిమెలిసి కులాల మతాలకతీతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ నుండి కిరణ్ ,గోస్కుల రజిత, పోలీస్ శాఖ నుండి బాపన్న, శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం మండల శాఖ అధ్యక్షుడు అంబటి కనకయ్య పాత ఎస్సీ కాలనీకి చెందిన పలువురు పాల్గొన్నారు.

# నేడు ఎంఈఓ గాయత్రి పదవీ విరమణ

## -36 ఏళ్ళు విద్యాశాఖలో విధులు



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,ఆగస్టు 30 :** జగిత్యాల రూరల్ మండల విద్యాధికారి బొంతపల్లి గాయత్రి నేడు పదవీ విరమణ చేయనున్నారు. గాయత్రి గత 36 సంవత్సరాలుగా విద్యాశాఖలో పని చేశారు. 1990లో ఉపాధ్యాయినిగా ఉద్యోగంలో చేరిన గాయత్రి స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది, ప్రస్తుతం మండల విద్యాధికారిగా జగిత్యాల లో విధులు నిర్వహిస్తూ రిటైర్డ్ పొందనున్నారు. గాయత్రి సారంగాపూర్, మేడిపల్లి,జగిత్యాల లోని పురానిపేట, మల్లన్నపేట, లక్ష్మీపూర్ పాఠశాలల్లో విధులు నిర్వహించారు. విద్యాశాఖలో మంచి పేరు సంపాధించుకున్న గాయత్రిని రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్, డీఈఓతో పాటు ఉన్నతాధికారుల ప్రశంశలు అందుకున్నారు. మండల ఇంచార్జి విద్యాధికారి గాయత్రి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు రిటైర్మెంట్ తప్పదని చెబుతూ సామజిక సేవలో నిమగ్నం కావాలని ఆకాంక్షించారు.

# గోదావరి నది ప్రాంతాన్ని పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు,30 :** కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని ధామాజు పల్లి వాల్గొండ గ్రామాలనుఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు సందర్శించారు గోదావరి నది పరివాహక ప్రాంతమైన ఈ గ్రామాలను సందర్శించి ప్రజలతో మాట్లాడారు గోదావరి నది ఉధృత ప్రవాహం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆస్తి ప్రాణనష్టం జరగకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో జువ్వడి కృష్ణ రావు వెంట మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఇట్టిడి నారాయణరెడ్డి మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూట శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షులు నరసయ్య గాజుల రాజారెడ్డి జమాల్ నల్ల బాపురెడ్డి తదితరులు ఉన్నారు.

# యూరియా బ్లాక్ మార్కెట్లో అమ్మితే కఠిన చర్యలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 30 :** యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ & ఇన్ఫోసిమెంట్ సీఐ వరుణ్ ప్రసాద్ హెచ్చరించారు. శనివారం కమాన్ పూర్ మండల కేంద్రంలో విజిలెన్స్ అండ్ ఇన్ఫోర్స్మెంట్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది. ఇట్టి తనిఖీల యందు స్టాక్ రిజిస్టర్స్, భౌతికంగా నిల్వ ఉన్న బస్తాల సంఖ్య మరియు ఈపాస్ మెషిన్ అమ్మకాలను పరిశీలించడం జరిగింది. ఇట్టి తనిఖీలలోఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించిన బ్లాక్ మార్కెటింగ్ నిర్వహించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ వరుణ్ ప్రసాద్ హెచ్చరించారు. నేడు యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని రైతులు తమకు అవసరమైనంత యూరియా మాత్రమే తీసుకెళ్లాలని ఆధారంగా తీసుకెళ్లి ఇండ్లలో పెట్టకూడదని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వరుణ్ ప్రసాద్ , మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఏ ఈ శ్రీకాంత్ , హెడ్ కానిస్టేబుల్ నారాయణ, కానిస్టేబుల్ అశోక్ పాల్గొన్నారు.

# సేవల్లో కొండా.. అవార్డులకు కేరాఫ్ బండ...

**-సామాజిక సేవకుడు బండ శంకర్‌కు ఇంటర్నేషనల్ బుద్ధి పీస్ అవార్డు**
**-పంజాబ్ గవర్నర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న బండ శంకర్**




**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 30 :** సామజిక సేవకు మారు పేరుగా,ఆపదలో ఉన్న దయార్థులకు ఆపద్బాంధవుడిగా పేరు గాంచిన ప్రముఖ సామాజిక సేవకుడు, టిఫిసిసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ శంకర్ కు అత్యున్నత పురస్కారంతో అరుదైన గౌరవం దక్కింది. జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన బండ శంకర్ సామజిక సేవలో గత కొన్నేళ్లుగా వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ, అందరి చేత ప్రశంసలు పొందారు. జనని స్వచ్చంద సేవ సంస్థను స్థాపించిన అయన ప్రమాదాల బారిన పడిన నిస్సహాయులకు అవసరమైన రక్తదానం చేపించడంలో అందరికన్నా ముందు వరుసలో నిలిచారనడంలో ఎలాంటి అతిషయోక్తి లేదు. ఊరు,పేరు,గుర్తింపు లేకుండా మృతి చెందిన ఎందరో అనాధ శవాలకు పెద్ద కొడుకయ్యి దహన సంస్కారాలు నిర్వహించి తన ఔధర్యంను చాటుకున్నారు. భిక్షటన చేస్తూ అపరిశుభ్రంగా ఉంటూ, అనారోగ్యంకు గురైనా ఎందరో వృద్ధులను చేరదీసి,స్నానం చేయించి,క్షవరం తీయించి,కొత్త బట్టలు అందించి,వారికి అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు,ఓల్డ్ ఏజ్ హోమ్, కేర్ సెంటర్‌లకు తరలిస్తూ వారికి అపద్బాంధవుడిగా నిలిచారు. తను చేసిన సేవలకు గుర్తింపుగా వర్మ బుక్ ఆఫ్ రికార్డ్,తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్,గత ప్రభుత్వంలో రక్తదాతగా,సామజిక సేవకునిగా జిల్లా స్థాయిలో ఎంపికైనా బండ శంకర్ అవార్డుతో పాటు రివార్డు సైతం అందుకున్నారు. గానకోకిల కళానీకేతన్ నుండి సేవా రత్న, దళిత సంఘాల తరుపున దళిత రత్న లాంటి అనేక అవార్డులు అందుకున్నారు. సేవే లక్ష్యం – ప్రేమే మార్గం అనే నానుడిని నిజం చేస్తూ సేవ రంగంలో ముందుకు సాగుతున్న బండ శంకర్‌కు మరో అరుదైన అవార్డు దక్కింది. పంజాబ్ లోని చంధిఘడ్ లో గల రాడిషన్ హొటల్ లో పంజాబ్ గవర్నర్ గులాబ్ చాంద్ కటారియా చేతుల మీదుగా మైత్రి పీస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు పంపిణి కార్యక్రమంలో ఇంటర్నేషనల్ బుద్ధ పీస్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సామజిక సేవకుడు,టిఫిసిసి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ శంకర్‌కు అవార్డు రావడం పట్ల పలువురు అయన మిత్రులు,శ్రేయోభిలాషులు, వివిధ పార్టీలకు చెందిన నేతలు, పుర ప్రముఖులు పలువురు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావడం చాలా సంతోషకారంగా ఉందని, ఈ అవార్డు తన బాధ్యతను మరింతగా పెంచిందని భావిస్తున్నట్లు అయన పేర్కొన్నారు. తనకు అభినందనలు తెలిపిన వారికి శంకర్ ప్రత్యేకంగాకృతజ్ఞతలు తెలిపారు.

# వయోవృద్ధుల పోషణకు ట్రిబ్యునల్ ఉత్తర్వుల అమలును పర్యవేక్షించాలి

**-వృద్ధులకు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలి**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 30 :** వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం అనుసరించి ట్రిబ్యునల్ ఇస్తున్న ఉత్తర్వులను పాటిస్తున్నది లేనిది పర్యవేక్షించాలని, తద్వారా వృద్ధులు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. వయోవృద్ధులు, తల్లిదండ్రుల పోషణ, సంక్షేమ చట్టం 2007 అమలు తీరు, ట్రిబ్యునల్ ఉత్తర్వులు, అమలుపై వృద్ధుల సంక్షేమ కమిటీ సభ్యులు అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రుల బాగోగులు చూడడం లేదని,శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నారని బలవంతంగా ఆస్తి పత్రాల పై సంతకాలు చేయించుకుంటున్నారని రెవెన్యూ డివిజనల్ అధికారి ట్రిబ్యునల్ కు చాలా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. వాదోపవాదాల తర్వాత వయోవృద్ధులు, తల్లిదండ్రుల సంక్షేమానికి మెయింటెనెన్స్ సొమ్ము ఇవ్వాల్సిందిగా ట్రిబ్యునల్ ఉత్తర్వులు వెలువరిస్తుందని తెలిపారు. అయితే ఈ తీర్పులను ఒకటి రెండు నెలలు అమలు చేసి తరువాత బేఖాతరు చేస్తున్నారని కలెక్టర్ అన్నారు. అందువల్ల తల్లిదండ్రులు వయోవృద్ధులు కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారాల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని తెలిపారు. వృద్ధుల ఇబ్బందులు తొలగించేందుకు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం, రెవిన్యూ, పోలీస్, సఖి కేంద్రాల నుంచి ఒక్కో అధికారి బృందంగా ఏర్పడి ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులు సక్రమంగా అమలు జరుగుతున్నది లేనిది క్షేత్రస్థాయిలో విచారించాలని అన్నారు. ఫిర్యాదు చేసిన వయోవృద్ధుల యోగక్షేమాలను ఈ బృందం పర్యవేక్షించి నివేదిక సమర్పించాలని అన్నారు. తద్వారా ఈ చట్టం పటిష్టంగా అమలు జరిగే అవకాశం ఉందని అన్నారు. అంతిమంగా అధికారులు వయోవృద్ధులకు న్యాయం చేయాలని తెలిపారు. అదేవిధంగా వయోవృద్ధుల కేసులకు సంబంధించి ఆర్డిఓ ఆధ్వర్యంలోని ట్రిబ్యునల్‌లో ప్రతి శనివారం నిర్వహించే విచారణ సమయంలో ఒక పోలీస్ అధికారికి విధులు కేటాయించాలని సీపీకి సూచించారు. ట్రిబ్యునల్ జారీచేసిన విధంగా మెయింటెనెన్స్ సొమ్మును తల్లిదండ్రులకు ఇవ్వాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఈ ఆదేశాలపై వయోవృద్ధుల సంక్షేమ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపి గౌస్ ఆలం, రెవెన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీసీపీ వెంకటేశ్వర్, డీసీహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్, అడిషనల్ DRDO రవి కిరణ్, వయోవృద్ధుల సంక్షేమ కమిటీ సభ్యులు కేశవరెడ్డి, జనార్ధన్ రావు,రామేశం, రాధ పాల్గొన్నారు.

# మహిళలను వేధిస్తే షీ టీంకు సమాచారం ఇవ్వండి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 30 :** మహిళలను వేధిస్తే నేరుగా షి టీంకు సమాచారం ఇవ్వాలని షీ టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు. శనివారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు,గోదావరిఖని, మేదర్భస్తీ లోని ఎండో అమెరికన్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, లిగుడ్ టచ్, బ్యాడ్ టచ్,ఎవరైనా చెడు గా మాట్లాడిన , ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయట పడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు , హెడ్ మాస్టర్ హేమలత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేశ్ మండపాల నిర్వాహకులు

# పోలీసుల సూచనలు పాటించాలి

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,ఆగస్టు 30 :** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. జిల్లా కేంద్రంలో కేంద్రంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వహకులకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు రాత్రి నలుగురు వాలంటరీలు మండపంలోనే ఉండాలని అన్నారు. జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు పోలీసు శాఖ వారిచే సూచించబడిన సూచనలు పాటించాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సమస్యలు ఉంటే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. నిమజ్జనం రోజు తీసుకో వాల్సిన నిబంధనలు పాటించాలని, ఏలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు,ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. అధికారులకు బందోబస్తు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని,మండపం వద్ద ఏర్పాటు చేసిన పాయింట్ బుక్‌లను చెక్ చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పికెట్లను పరిశీలించి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు . ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ఎస్ఐలు ఉన్నారు.

## ఖాజీపూర్ వక్ఫ్ భూమి

# స్వాధీనమయ్యేలా చొరవ తీసుకోండి



**-మైనార్టీ కమిషన్ చైర్మన్‌కు ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ వినతి**

**కరీంనగర్, ఆగస్టు 30 :** కొత్తపల్లి హావేలి మండలంలోని ఖాజీపూర్ వక్ఫ్ బోర్డు కు సంబంధించిన, కోట్లాది రూపాయల విలువ చేసే 55ఎకరాల భూమిని, కబ్జాదారుల నుండి వక్ఫ్ బోర్డు వశమయ్యేలా చొరవ తీసుకోవాలని,ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీకి విజ్ఞప్తి చేశారు. శనివారం కరీంనగర్ పర్యటనకు వచ్చిన మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీనీ ఆర్ అండ్‌బిగెస్ట్ హౌజ్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ..అన్యాక్రాంతం అయిన ఖాజీపూర్ వక్ఫ్ భూమిని విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలని, లెటర్ ఇచ్చిన నేపథ్యంలో, విచారణ పూర్తయినప్పటికీ అట్టి భూమి స్వాధీనాన్ని ఆచరణలో అమలు చేయాలని కోరారు. వక్ఫ్ యాక్ట్ 1990 గెజిట్ ప్రకారం ఖాజీపూర్ రెవెన్యూ పరిధిలోని 122, 126, 129, 154, 171 సర్వే నెంబర్లలో 55ఎకరాల 22గుంటల భూమి వక్ఫ్ బోర్డ్ దేనని తేలిందన్నారు. ఈవక్ఫ్ భూమిలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, దర్గాగా ఫామ్ హౌస్ నిర్మించుకొని వక్ఫ్ భూమిని అనుభవిస్తున్నారని వివరించారు. వక్ఫ్ భూమిని ఆధీనంలో ఆధీనంలో ఉంచుకోవడమే కాకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతూ అదే ప్రభుత్వం మీద హైకోర్టులో కేసు వేసిన చరిత్ర గంగుల కమలాకర్ దేనన్నారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా కరీంనగర్ ముస్లిం సమాజానికి పూర్తిస్థాయిలో మేలు జరగాలంటే ఖాజీపూర్ వక్ఫ్ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసిన వక్ఫ్ భూమిని రిజిస్ట్రేషన్లు రద్దు చేసేట్లు జిల్లా కలెక్టర్కు ఆదేశాలు జారీ చేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన మైనారిటీ కమిషన్ చైర్మన్ అన్సారీ ఖాజీపూర్ వక్ఫ్ భూమి అంశంలో రిజిస్ట్రేషన్లు రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను మౌఖికంగా ఆదేశించినట్లు తెలిపారు.